తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
29 ఆగస్టు 2025
పేజీలు : 10



# వర్షాలకు అతలాకుతలం

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 28 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ వర్షం కురిసింది. ఈ వర్షం దాటికి మహబూబ్ నగర్ – జడ్చర్ల 167వ జాతీయ రహదారిపై భారీ చెట్లు విరిగి పడ్డాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్‌లో ఉండిపోయిన ప్రయాణికులు మహబూబ్ నగర్ ఎస్పీకి సమాచారం అందించారు. దీంతో ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది దిని ఘటనా స్థలానికి పంపించారు. అక్కడికి చేరుకున్న ఏఆర్ పోలీసులు రహదారిపై అడ్డంగా పడి ఉన్న చెట్లను నరికి పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్దించారు. తన ఆదేశాల మేరకు వెంటనే స్పందించి ఘటనాస్థలకి చేరుకొని ట్రాఫిక్ పునరుద్ధరిం చేందుకు చర్యలు చేపట్టిన పి.ఎస్.ఐ మహేందర్ రెడ్డి, ఏఆర్ హెచ్ సి గోపీనాథ్, ఇతర కానిస్టేబుల్‌లను అభినందించారు.

**భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28( జనం సాక్షి)**

జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు

## జలదిగ్బంధంలో రహదారులు..!
## చిద్రమై పెను ప్రమాదకరంగా మారిన రోడ్లు

అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మ తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 – 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశం చారు. ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

**సదాశివపేట ఊబ చెరువు పరిశీలించిన ఎస్పీ**

భారీ వర్షాల దృష్ట్యా సంగారెడ్డి జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.కుండపోత కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగువలు వంకలు పొంగి పొర్లుతున్నాయని, ఎగువప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహం వలన ఆనకట్టల వద్ద ప్రమాద స్థాయిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెర్వు, సదాశివపేట ఊబ చెరువులను సందర్శించి నీటి నిల్వ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఎస్పీ వెంట సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, తాహసిల్దార్ సరస్వతి సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మిగతా 7లో..





# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** గణేష్ ఉత్సవాలను మిలాదిన్ నబీ పండు గలను ప్రశాంతంగా జరుపుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల శోభయాత్ర వచ్చే నెల ఐదో తేదీన ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమా వేశం నిర్వహించి ప్రజ లంతా కుల మతాల కతీతంగా శాంతియుతంగా తమ పండు గలు జరుపు కోవాలని ఎస్పీ కోరారు. ఈ సందర్భ ంగా నారాయణపేట టౌన్‌లో 5, 6వ తేదీలో గణేష్ శోభ యాత్ర నిర్వహించడం జరుగుతుందని,

మిగతా 9లో..

# ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తాం

**యూరియా సరఫరాను పరిశీలించిన కలెక్టర్**

**భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి):** భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రం 1ను, శ్రీనివాస ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాపును జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గురువారం తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ 27 మెట్రిక్ టన్నుల చొప్పున వచ్చినట్లు రైతు ఆగ్రో సేవా కేంద్రం 1, శ్రీనివాస ట్రేడర్స్ డీలర్ కలెక్టర్‌కు వివరించారు. రైతు వారి రిజిస్టర్ పరిశీలించి రైతుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్ ఈ పాస్ యంత్రం ద్వారా సరఫరా ఓ టీ.పి జనరేట్ చేస్తున్న విధానం పరిశీలించారు. కొన్ని సాంకేతిక సమస్యలు సర్వర్ స్లోగా ఉండడం సమస్యలు వివరించారు. సమస్య వస్తే రైతుల వివరాలు రైతుల రిజిస్టర్ లో నమోదు చేసుకొని సరఫరా చేయాలని సూచించారు. అక్కడ క్యూలో నిల్చున్న రైతులతో మాట్లాడారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, రెండు బస్తాలు తీసుకు వెళ్లాలని స్టాక్ వచ్చిన విధంగా సరఫరా చేస్తామని వివరించారు. రైతులకు టోకెన్ లు జారీ చేసి క్రమ పద్ధతిలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వారికి త్రాగు నీరు అందించాలని,పోలీస్ అధికారుల సమన్వయంతో సరఫరా చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి యూరియా సరఫరా నిశితంగా పరిశీలించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎం.పి.డి. ఓ ప్రభాకర్, తహ శీల్దార్ కిషన్,మండల వ్యవసాయ అధికారి మురళి, తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు



## వినాయక చవితి పండుగ నేపథ్యంలో మండపాల వద్ద భద్రతను పరిశీలించిన మహబూబ్నగర్ ఎస్పీ డి జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 28(జనం సాక్షి):** వినాయక చవితి పండుగ వేడుకల నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ డి.జానకి పరిశీలించారు. మండపాల వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఆమె సిబ్బందికి తగు సూచనలు చేశారు పండుగ సందర్భంగా ప్రజలు. శాంతియుతంగా, భద్రతా నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని భక్తులకు సూచించారు. తాము నిర్వహించే పూజలు కార్యక్రమాల వివరాలను పోలీసులకు వెల్లడించాలని మండపం నిర్వాహకులకు సూచించారు. మండపాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వెంట మహబూబ్ నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వినాయక పూజలు

**- పాల్గొన్న డిఐజి ఎల్.ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 28(జనం సాక్షి):** వినాయక చవితిని పురస్కరించుకొని మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన సురక్ష గణపతికి జోగులాంబ గద్వాల జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాల్లోనీ ప్రజలకు శాంతి, సౌఖ్యం కలిగించాలని ఆకక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి రత్నం సురేష్ కుమార్ డీఎస్పీ రమణారెడ్డి ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 28(జనం సాక్షి):**

భద్రతా చర్యల భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వినాయక మండపాల వద్ద బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పర్యవేక్షణలో సిబ్బంది మండపాల వద్ద సెక్యూరిటీ పరిశీలనలు జరిపి ప్రజలకు నమ్మకం కల్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ సక్రి, బీడీ టీం మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.









**వైభవంగా వాసవి మాత ఆలయంలో మట్టి వినాయకుడు ప్రతిష్ట**

**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మక్తల్ పట్టణంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తూ ప్రతిష్టించారు. మట్టి వినాయకుడి విగ్రహ దాత అందాల సావిత్రమ్మ శేషయ్య దంపతులు బహుకరించారు. ఐదు రోజులపాటు యువజన సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతలు అంద్యాల సావిత్రమ్మ శేషయ్య దంపతులు, కుమారుడు శ్రావణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులచే మట్టి వినాయకుడిని పూజలు గావించారు. సాయంత్రం వట్టం రతన్ కుమార్ అనూష, వట్టం వెంకటేష్ లావణ్య దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు వట్టం రతన్ కుమార్ గుప్తా, వెంకటేష్ వారి కుటుంబ సభ్యులచే అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ పూజాలో వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, అనుగొండ శ్రీనివాస్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు**

**మాగనూర్ (జనం సాక్షి):** మా గనూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామ గ్రామాన గణేష్ చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి ప్రత్యే క పూజలు నిర్వహించారు. తమకు విఘ్నాలు తప్పించి విజయాలు చేకూర్చాలని సుఖ సంతోషాలు ప్రసాదిం చాలని వేడుకున్నారు.

**ప్రారంభమైన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**ఉర్కొండ ఆగస్టు28, (జనం సాక్షి) :** మండలం లోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్స వాలు అత్యంత ఆధ్యాత్మిక, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా మండపాలలో ప్రతిష్టించారు. ఉత్సవ వేదికపై హర్షోల్లాసాలతో మంత్రోచ్ఛారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి.

**జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో వినాయక చవితి వేడుకలు**

**మట్టి గణపతికి పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం దంపతులు, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ ఐ. నరసిం హ,టౌన్ ఎస్సై లు వెంకటే శ్వర్లు,నరేష్, పురుషోత్తం,ఆర్ ఎస్సై శివశంకర్, శిరీష, మద్ద య్య, ఎ ఆర్ ఎస్సై లు, ఆర్మడు రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.



**వినాయక పూజల్లో మాజీ మంత్రి**

**వనపర్తి,ఆగష్టు28(జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన వనవర్తి పట్టణంలో నెలకొల్పిన పలు మంటపాలను మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం సందర్శించి వినాయక విగ్రహాల వద్ద పూజలు చేశారు. వెంకటేశ్వర దేవాలయం,పాత మార్కెట్(గంజ్) మంటపాల నిర్వాహకులు మాజీ మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, తిరుమల ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, శేఖర్, సునీల్ వాల్మీకి, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, మంద రాము, అనుపటి రాము, మునికుమార్, రమేష్ శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం 33వార్డు మాజీ కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్, కమిటీ సభ్యులు రాఘవేంద్య స్వామి, ఉందేకోటి కార్తిక్, నీరజ్, మల్లి కార్జున్, రాజు, సతీష్, అరుణ్, అర్జున్, చంటీ, 29వ వార్డ్ లోని గణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉత్సవ్ కమిటీ సభ్యులు సత్యనఆర ఆయణ రెడ్డి, మరం బాలిశ్వరయ్య, బండఆరు క్రిష్ణ, మఆరం బాలక్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రమణ, తిరుపతయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

**లడ్డును వితరణ చేసిన ముస్లిం మహిళ**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 28 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల్లో ముస్లిం మహిళ ఎండి రహీమా వినాయకునికి లడ్డును వితరణ చేశారు. హనుమాన్ యూత్ సభ్యుడు మదనకారి మారుతి నందన్,చిట్టి రాజుల సురేష్,







శరత్ కుమార్,కాల రాఘవేందర్, చిట్టి రాజుల శివ, సొప్పరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

**లైన్ వాడ మంటపంలో వినాయకుడిని ప్రతిష్టించిన నామాజీ**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలో లైన్ వాడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ వినాయకుడిని ప్రతిష్టించి చవితి పూజలో నిర్వహించారు. లైన్ వాడ యువజన సంఘం సభ్యులు క్యాటన్ రఘునాథ్, నందునామాజీ, మ్మప్ప,తాటికృష్ణ,లక్ష్మణ రావు,కృష్ణ,హన్మంతు రావు తదితరులు పాల్గొన్నారు.

**మట్టి వినాయకుల పంపిణీ**

**తూప్రాన్ ఆగస్టు 29( జనం సాక్షి):**

పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి వినాయకుని సిద్ధం అనే దృఢ సంకల్పంతో తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బొడ్డు శ్రీహరి రమ్య ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాచారం దేవస్థానం చైర్మన్ రవీందర్ గుప్తా తూప్రాన్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ ప్రెస్క్లబ్ జిల్లా అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ హాజరయ్యారు. తూప్రాన్ పట్టణం పరిసర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి విగ్రహాలను తీసుకెళ్లారు.



# పండుగలు జరుపుకొనే విధానంలో మార్పు ఎందుకు వచ్చిందో ఆలోచించండి

**సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా**



**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**
భారత దేశంలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత భవిష్యత్తు తరాలవారు సన్మార్గంలో నడుచుకొనుటకు ఒక సందేశం ఆయా పండుగలలో దాగి ఉంది. కానీ నేడు అన్ని రకాల పండుగలను వాతావరణం కాలుష్యం చేసినట్లు పండుగల యొక్క ప్రత్యేకతలను పక్కదారి పట్టించి మన సంస్కృతికి, సంప్రదాయాలకు దేశ వ్యాప్తంగా చెడ్డపేరు తెచ్చే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారు. భక్తి, దేశ భక్తి విషయంలో ఇలా చేయడం సభ్య సమాజానికి మంచిది కాదు. నిన్న వినాయక చవితి సందర్భంగా చాలా ప్రాంతాలలో గణపయ్యకు పంచాంగం ప్రకారం కాకుండా వారివారి ఇష్టం వచ్చినట్లు ప్రతిష్టాపన చేశారు. తొమ్మిదవ రోజు మరి భయంకరంగా నిమర్జనం చేయాలని ఆలోచిస్తున్నారు. ఇలా చేయడం వలన హిందూ ధర్మానికి, సంస్కృతికి చెడ్డ పేరు వస్తుందని ఆయా దేవుళ్ళు, దేవతలు బాధపడుతున్నారు. కానీ అది మనకు అర్థం కాదు.మన పూర్వీకులు మనకు గణపయ్య పండుగను దేశ ఐక్యత కోసం ప్రారంభిస్తే నేడు అందరూ ఆ వేడుకను ఒకరొక్కరు ఒక విధంగా నిర్వహిస్తూ సభ్య సమాజం నిందించే విధంగా చేస్తున్నారు. ఇప్పటికైనా మనం మేల్కొక పోతే మన సంస్కృతి, సంప్రదాయాలు నాశనం అవుతారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న యువతలో చాలా మార్పు రావాలి.వారు చేసే పని కుటుంబ సభ్యులకు, ఇతరులకు మేలు చేయకపోయినా సరే, కీడు కలిగించే విధంగా ఉండవద్దు అని ప్రతి ఒక్కరం చెప్పాలి.నాకెందుకులే అని అనుకోని మౌనంగా ఉంటే మహమ్మారి గా మారి అందరికీ ఇబ్బంది కల్గిస్తుంది.కావున ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,మేధావులు, విద్యావంతులు అందరూ ఎవరికి వారే బాధ్యత తీసుకొని మన పండుగలు, ఉత్సవాలు సంప్రదాయంగా నిర్వహించే విధంగా కృషి చేయాలి. లేకపోతే ఆ పండుగల వలన మన ఇంటికి,గ్రామానికి మరియు సమాజానికి ఇబ్బంది కలుగుతుంది. పండుగల ద్వారా మన పెద్దలు మనకు చెప్పిన సందేశాలు, జరుపుకొనే పద్ధతులు కాలగర్భంలో కలసి పోయి ఇవే పండుగలు చేసే పద్ధతులు అనుకొనే ప్రమాదం ఉంది. వినాయక చవితి వేడుకలు మరియు అన్ని రకాల పండుగలు జరుపుకొనే మనం ఒక్కసారి పండుగలు ఎందుకు జరుపుకోవాలి. అవి ఏమి సందేశం ఇచ్చాయి. మనం పండుగలు జరుపుకొనే విధానంలో మార్పు ఎందుకు వచ్చిందో ఆలోచించి అందరూ సంతోష పడేటట్లు జరుపుకున్నప్పుడే మన పెద్దలు అనుకున్న ఆశయాలు నెరవేరుతాయని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా అన్నారు.

## మిషన్ భగీరథ నీరు అందక ఎండుతున్న గొంతులు

**- మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి**



**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గత నెల రోజులుగా ప్రజలు మిషన్ భగీరథ తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి ఆరోపించారు. దాదాపు 25 వేల జనాభా కలిగిన మక్తల్ మున్సిపాలిటీలో మిషన్ భగీరథ తాగునీరు ప్రతిరోజు సరఫరా చేయవలసి ఉన్నప్పటికీ వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే తాగునీటి సరఫరా చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు తాగేందుకు నీరు లేక కలుషిత నీటిని తాగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే స్థానిక మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు కూడా నీటిని సక్రమంగా అందించడం లేదన్నారు. ఈ విషయమై ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది అన్నారు. దీంతో గత నెల రోజులుగా ప్రజలు కలుషితనీటిని తాగుతూ అనేక రోగాలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు స్పందించి పట్టణ ప్రజలకు తాగునీటిని అందించాలని, లేనిచో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసి కాంగ్రెస్ నాయకులు

**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపాలిటీకి కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాములుని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్, మత్స్య శాఖ మాజీ జిల్లా అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, డైరెక్టర్ షాలం బిన్ ఉమర్ బస్రవి, బోయ నర్సింహా, గోలపల్లి నారాయణ, హుసమోద్దీన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## పట్టు వస్త్రాలు సమర్పించిన బురుజుల కాంతారెడ్డి దంపతులు



**మానవపాడు, ఆగస్టు 28 (జనం సాక్షి)**
జోగులంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి గ్రామంలో బస్టాండు ఆవరణలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి మాజీ సర్పంచ్ బురుజుల కాంతారెడ్డి సతీమణి మాధవి లత దంపతులు ప్రత్యేకంగా పాల్గొని గణనాథుడి విగ్రహానికి భారీ గజమాలతో అలంకరించి, కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమంలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అనంతరం వారి కి తీర్థ ప్రసాదములు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక యూత్ కమిటీ సభ్యులు వీరికి అభినందనలు తెలిపారు.

## ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

**- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 28(జనం సాక్షి):** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ లపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం, విక్రయం పూర్తి గా నేరమని విద్యార్థులు అందుకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ దశలోనే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస అయ్యే అవకాశం ఉంటుందని జాగ్రత్తతో ఉండాలని సూచించారు. దీంతో పాటు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద లింకులు, ఫేక్ కాల్స్‌ను నమ్మవద్దని విద్యార్థులకు సూచించారు.ప్రజల భద్రతా కోసం పోలీసుల కృషి కొనసాగుతుందని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ క్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఆగస్టు 28 (జనంసాక్షి)**
పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాదులోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పలువురిని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. తన వ్యక్తిగత వాహన చోదకుడు సంపత్ రెడ్డి తల్లిగారు గత కొంతకాలంగా మెదడుకు సంబం ధించిన సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఇందుకు సంబంధించి హైదరా బాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి తన కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విష యాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం బాధితుల్ని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవ లు అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మణిగిళ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం... తల్లి కుమారుడు క్షేమం

**- టెక్నీషియన్ కల్పన డెలివరీ చేసిన దృశ్యం**



**మానవపాడు, ఆగస్టు 28 (జనం సాక్షి)**
అలంపూర్ నియోజకవర్గం.. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని..జూలకల్లు చెందిన గర్భిణీ మైత్రికి గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేశారు. మానవపాడు 108 వాహనం గ్రామానికి చేరుకొని ఆమెని డెలివరీ నిమిత్తం వడ్డేపల్లికి తీసుకువస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. మార్గమధ్యలో 108 టెక్నీషియన్ కల్పన డెలివరీ చేసింది. పండంటి మగ బిడ్డకు పురుడు పోయడం జరిగింది. కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. నంతరం వడ్డేపల్లి ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

## ఓటర్ లిస్ట్ పేర్లు సరి చూసుకోండి

**- వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి**

**శ్రీరంగాపూర్, ఆగస్ట్ 29 (జనం సాక్షి)**
నూతనంగా రూపొందించి గ్రామపంచాయతీలలో నేడు ప్రదర్శించిన ఓటర్ లిస్టులో ఏవైనా పొరపాట్లు ఉంటే చూసి వెంటనే సరి చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఓటరు లిస్టులో పేరులో ఏమైనా పొరపాటునఇంటి పేరులోఏమైనా పొరపాటునఆధార్ కార్డులో ఏదైనా పొరపాటు ఉన్నఇంటి అడ్రస్‌లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానికంగా ఉండే "బూత్ లెవెల్ అధికారి (బిఎల్ఓ)" సంప్రదించి సరి చేసుకోవాలని, అలాగే ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయినా గ్రామము పేరు తప్పు పడిన ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించాలన్నారు.



## నిత్యావసర సరుకులు అందజేత

**పాపన్నపేట,ఆగస్టు 28 (జనంసాక్షి) :** భారీ వర్షాలతో నాగ్సన్ పల్లి గ్రామంలో జనావాసాల్లోకి నీరు చేరి మనుగడ కష్టమైందని తెలంగాణ రాష్ట్ర జాగృతి బీసీ సెల్ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు గురువారం నాగ్సన్ పల్లి గ్రామంలో 20 మంది కుటుంబాలకు సుమారు 6 రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను అందించారు. వర్షంతో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు .

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలు స్వీకరణ

### - కంది ఎంపీడీవో శ్రీనివాస్

**సంగారెడ్డి, ఆగస్టు 28( జనం సాక్షి)**

ఈనెల 28 నుంచి 30 వరకు ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా అందించాలని కంది ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఓటర్ జాబితాను అన్ని గ్రామపంచాయతీలలో, మండల కార్యాలయాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 నుంచి 30 వరకు లిఖితపూర్వకంగా స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ వార్డుల పోలింగ్ స్టేషన్ల వివరములు కూడా మండల కార్యాలయంలో ప్రదర్శించడం జరిగినదని తెలిపారు. కంది మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 37823 ఉండగా పురుషులు 18616, మహిళలు 19181, ఇతరులు 26, ఉన్నట్లు తెలిపారు. మొత్తం వార్డులు 212 కాగా మొత్తం పోలింగ్ కేంద్రాలు 212 ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఓటర్ అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామాలకు సంబంధించిన వారు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎంపీడీవో వెంట సూపరిడెంట్ వేణుగోపాల్ ఉన్నారు.




# నేడు కళ్యాణ్ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**శ్రీరంగాపూర్ ఆగస్టు 28( జనం సాక్షి )**

వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి, వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెబ్బేరు, శ్రీరంగాపురం, గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేయనున్నారు. 29 శుక్రవారం ఉదయం 10 గంటలకు పెద్దమందడి తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిసిసిబి బ్యాంకు నూతన భవనాన్ని జిల్లా అధ్యక్షులు మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి ప్రారంభిస్తారు.ఉదయం 11:30 గంటలకు వనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు వనపర్తి పట్టణం, వనపర్తి మండలంకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు గోపాల్పేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. కావున కార్యక్రమానికి ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ పెద్దలతో పాటు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ప్రజలకు ఉచిత విద్యుత్

## బషీర్ బాగ్ విద్యుత్ అమరుల ప్రాణత్యాగం ఫలితమే

**రేవల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి)**

బషీర్ బాగ్ విద్యుత్ అమరుల ప్రాణత్యాగం ఫలితమే ప్రజలకు ఉచిత విద్యుత్ అందుతోందని వక్తలు పేర్కొన్నారు. గురువారం నాడు సీపీఎం పార్టీ ఏదుల మండలం సింగాయిపల్లి గ్రామ కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణలకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ. జబ్బార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆనాటి ఉమ్మడి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజాగ్రహ వ్యతిరేక విధానమైన విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు కోరల్లో చిక్కుకోకుండా విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని కాపాడిన మహత్తర ఉద్యమం అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం అని దాదాపు 100 రోజులపాటు ఈ విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం 9 కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ల ఆధ్వర్యంలో జరిగిందని ప్రతి గడపకు ఈ ఉద్యమం వెళ్లిందని, విద్యుత్



ప్రైవేటీకరణ జరిగితే పేదలందరికీ నష్టమని గ్రహించిన ప్రజలందరూ పల్లె పల్లె నుండి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని చివరికి బషీర్బాగ్ పాలక ప్రభుత్వం పోలీసులు ఉసిగొల్పి ఆగస్టు 28 నా ముగ్గురు అమరులను కాల్చి చంపిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బందుకు పిలిపిస్తే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బందును జయప్రదం చేయడం జరిగిందన్నారు. నేటికీ పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తున్నారని దీనికి కారణం విద్యుత్ పోరాట అమరుల ప్రాణ త్యాగ ఫలితమేనని అన్నారు. పార్టీ నాయకులు సభ్యులు సానుభూతిపరులు విద్యుత్ పోరాట అమరవీరులకు పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శీను, ఈశ్వర్, పెద్ద నరసింహ, సింగోటి, చెన్నయ్య, గడ్డికోపుల మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతను అధిగమించి

## ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**

ఇసుక కొరతను అధిగమించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుం దన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటం చూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలికి సూచించారు. ఇసుక లేకవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని, గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలకు కూడా ఇదే సమస్య ఉందని లబ్ధిదారులు కలెక్టర్‌కు తెలపగా..ఇసుక సమస్య ఎందుకు ఏర్పడింద ని తహాసిల్దార్ మల్లారెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మక్తల్, మాగనూరు ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక ను తరలించడం వీలు కావడం లేదని, రాంపూర్ గ్రామానికే కాకుండా మండలంలో మిగతా గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని తహాసిల్దార్ తెలిపారు. ఇండ్లు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అందుబాటులో ఎక్కడైనా ఇసుక ఉంటే నర్వ మండల కేంద్రంలో ఒకచోట డంప్ చేసి అవసరాన్ని బట్టి ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేయాలని ఆమె సూచించారు. మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ప్రశ్నించగా, మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 130 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, నిర్మాణాలలో మండలం మొత్తం 21 శాతం నమోదు ఉందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో దాదాపు 70 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమే కాలేదని చెప్పడంతో అలాంటి వాటిని రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫైలెట్ గ్రామమైన బెక్కర పల్లి లో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయని ఎంపీడీఓ తెలపడంతో మిగతా గ్రామాలలో కూడా లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.

### పాఠశాల పనులు పరిశీలించిన కలెక్టర్

అనంతరం కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో రూ.11 లక్షల వ్యయంతో కొనసాగుతున్న భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు. ఆ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిం చారు. యూనిఫామ్‌లు అందరికి వచ్చాయా? మధ్యాహ్న భోజనం బాగుం టుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతల వివరాలను తెలుసుకున్నారు. వంటగదిని చూశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు లేకపోవడం చూసి టీచర్‌ను అడిగారు. భవనం చాలా చిన్నగా ఉందని కుర్చీలు రాలే దని, గ్రామ జనాభా, చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా గ్రామానికి అదనంగా మరో అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ టీచర్ కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు






**సంగారెడ్డి, ఆగస్టు 28( జనం సాక్షి)**
వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని జిల్లాలోని ఆయా వినాయక మంట పాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు సదాశివపేట, జహీరాబాద్, మునిపల్లి, జోగిపేట్, ఝురాసంగం, రాయికోడ్, న్యాల్కల్, నారాయణఖేడ్, హత్నూర, కొండాపూర్ తదితర మండల, గ్రామాలలో నిర్వాహకులు వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించారు. వర్షాలకు లెక్కచేయకుండా భక్తులు వినాయక మండపాల వద్ద బారులు తీరి గణపతిని దర్శించుకున్నారు.

**మునిపల్లిలో...**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన మునిపల్లి లో రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి గ్రామంలోని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలోని వినాయక మండపం వద్ద మునిపల్లి మాజీ జెడ్పీటిసి మీనాక్షి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుసరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఝురాసంగంలో...**
ఝురాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో విగ్నేశ్వరుడికి ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాయికోడులో...**
రాయికోడ్ మండలంలో 75 వినాయక మండ పాల ఏర్పాటు చేశారు.రాయికోడు చౌరస్తాలోని హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్ నాయకులు పండరి ఒగ్గు శ్రీనివాస్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

**మహా గణనాధుడిపూజలో విక్రమ్ సింహారెడ్డి**

**మల్దకల్ ఆగస్టు 28 (జనంసాక్షి)**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నాగర్ దొడ్డి గ్రామంలోని బుధవారంగ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాధుడి పూజా కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు విక్రమ్ సింహారెడ్డి పాల్గొని,కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,మహా గణనాధుడికి హారతి ఇచ్చి,ఆశీస్సులను పొందారు. ఆర్ వెంకట్ రెడ్డి,తిరుమల్ మురలీధర్ రెడ్డి,మధురెడ్డి, ఉప్పరి తిమ్మప్ప, రామాంజనేయులు, సి తిమ్మప్ప,కృష్ణ,రాముడు, భీమేష్,తిరుమల్ ,శ్రీకాంత్, మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వినాయక శోభాయాత్ర**

**వాడ వాడలలో వెలిసిన గణనాథులు**

**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినాయక శోభాయాత్ర కనుల వేడుకగా, శోభాయమానంగా ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణము సీతారామ కళ్యాణ మండపం నుండి కాషాయ ధ్వజాలు, కాషాయ టోపీల అలంకరణలతో భాజా భజంత్రీలు, భజనలు చేస్తూ మెయిన్ రోడ్డు ద్వారా ఆజాద్ నగర్ చౌరస్తా నుండి విశ్వకర్మ ఇంటికి చేరుకుంది. అక్కడ చిన్న వినాయకులకు ప్రత్యేక పూజలు, మంగళహారతి భావించిన అనంతరం వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వారి వారి వినాయకులను తీసుకువెళ్లి వారి వారి మండపాలలో ప్రతిష్టించుకుని వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభించుకున్నారు. ఈ వినాయక శోభాయాత్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, వివిధ వినాయక ఉత్సవ కమిటీల సభ్యులు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ భజన మండలిల సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువకులు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## చెరువును తలపిస్తున్న కాలనీ దోమలతో విష జ్వరాలు విజృంభణ

**నంగునూర్, ఆగస్టు 28 (జనం సాక్షి)**
నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో చెరువును తలపిస్తున్న కాలనీ. వర్షం పడ్డ తర్వాత వారం రోజులైనా ఇంటి ముందు వాటర్ పోవడం లేదు. సిసి రోడ్ డౌన్ కావడం వల్ల వర్షం నీరు నిల్వ ఉండడం జరుగుతుంది. దీంతో కాలనీవాసులు నీటిలో నుండి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి, వాటర్ నిల్వ ఉండడంతో దోమలతో కాలనీ మొత్తానికి విష జ్వరాలు విజృంభిస్తా ఉన్నాయి. కాలనీ వాసుడు మోత్కు కనక స్వామి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి ప్రతి వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి సిసి రోడ్డు మొత్తం చెరువును తలపిస్తుందని, గ్రామంలో మోరీలను పూడ్చడం వల్ల,సిసి రోడ్ డౌన్ కావడంవల్ల పరిస్థితి వచ్చింది. నా సొంత ఖర్చులతో రోడ్ సైడ్ వాళ్ళ నిర్మించిన కానీ ప్రయోజనం లేకపోయింది. ఎన్నోసార్లు ఎంపీడీవోకు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న నాథుడు లేడు. సి జనల్ వ్యాధులతో అల్లాడిపోతున్నాము.దయచేసి తక్షణమే జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో స్పందించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాము అని స్థానికులు కోరుతున్నారు.

## ఇంట్లోకి వరద నీరు.. బాధిత కుటుంబానికి ఆదుకున్న రెవెన్యూ శాఖ



**న్యాల్ కల్, ఆగస్టు 28, (జనం సాక్షి) :**
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలోని ఓ బాధిత కుటుంబాన్ని స్థానిక రెవెన్యూ అధికారులు ఆదుకున్నారు. గ్రామానికి చెందిన మహిళ మాలనుభికి చెందిన ఇంట్లోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందుల గురయ్యారు. స్థానిక తహసిల్దార్ ప్రభులు ఆదేశం మేరకు స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు బాధితురాలి కుటుంబాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించి నివాసాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబానికి కొంతమేర ఆహార సామాగ్రి, నగదును అందజేశారు. కుటుంబ సభ్యులు ప్రస్తుతం క్షేమంగా ఉన్నట్లు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

## నానో యూరియా.. ఎన్నో ప్రయోజనాలు : ఏవో

**శివ్వంపేట ఆగస్ట్ 28 జనంసాక్షి:** నానో యూరియా వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన శివ్వంపేటలో ఆమె మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల కలిగే ఉపయోగాల గురించి ఆమె వివరించారు. ఒక్క 500 మిల్లీ బాటిల్, ఒక యూరియా బస్తాకు సమానమని కాబట్టి రైతులు నానో యూరియాను వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని ఆమె సూచించారు.





## వరద బాధితులకు సహాయ సహకారాలపై సీఎం సమీక్ష

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28 (జనం సాక్షి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా చేరుకొని జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలపై అధికారులతో సమీక్షించారు. సీఎం వెంట పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కలెక్టర్



**నర్వ ఆగస్టు 28 (జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలోగల రాంపురం గ్రామంలో గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిద్ధ పట్నాయక్,కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంగన్వాడి సెంటర్లో ఏర్పాటుచేసిన భవితా సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేహాన్ని సైతం త్యాగం చేసిన కమ్యూనిస్టు సురవరం

**మల్దకల్ ఆగస్టు 28(జనంసాక్షి)**
మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో గురువారం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి గుంటన్న గారి రంగన్న మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డి పేదల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ గుంటన్న గారి రంగన్న, ఎల్కూర్ గ్రామ కార్యదర్శి లక్ష్మన్న,వెంకటేష్,మల్దకల్ అంబేద్కర్ హమాలి యూనియన్ సంఘం తరఫున రాజు,రత్నం,భీమన్న తిమ్మప్ప,జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి

**ఉపాధ్యాయులు, విద్యార్థులు 100శాతం హాజరు అయ్యేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,ఆగస్టు 28(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణను కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖ సమీక్ష సమావేశంలో పాఠశాలల పర్యవేక్షణ విధానం, యుడైస్ నమోదు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, ముఖ హాజరు, ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి, ఉల్లాస్, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ, ప్రీ ప్రైమరీ పాఠశాలల ప్రారంభంపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,డి ఈ. ఓ రమేష్ కుమార్‌తో కలిసి ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎం లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ అత్యంత కీలకం అని, జిల్లాలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడం పై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఒక మాసంలో మండల విద్యాధికారి 20 పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు 12 పాఠశాలలు పర్యవేక్షణ చేసి, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉండగా, జిల్లాలో కొన్ని మండలాల విద్యాధికారులు, కొందరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.జిల్లాలో కొనసాగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, యుడైస్ విద్యార్థుల వివరాల నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడం తో కలెక్టర్ మండల విద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు జిల్లాలో 22 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ విధానం ద్వారా బోధనా పద్ధతులను నిర్వహించేందుకు అభ్యసన బోధన వివరాలతో లాగిన్ అయి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు చేపట్టిన ఏఐ బోధనా ప్రక్రియలను పర్యవేక్షించకుండా ఎందుకు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. కేవలం 22 పాఠశాలల్లో నిర్వహించే ఆర్టిఫి షియల్ ఇంటెలిజెంట్ బోధనా పద్ధతులను పర్య వేక్షించడంలో నిర్లక్ష్యం వీడాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారులను హెచ్చరించారు.జిల్లాలో 21 పాఠశాలల్లో నూతనంగా ప్రారంభించనున్న ప్రీ ప్రైమరీ తరగతులను అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసి విద్యార్థులను ఆకర్షించే స్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, విద్యా విధానంతో పాటు నాణ్యమైన రుచికరంగా మధ్యా హ్న భోజనాన్ని అందించాలని, కొన్ని పాఠశాలల్లో వారానికి మూడుసార్లు విద్యార్థులకు గుడ్లను అందించడం లేదని, తప్పనిసరిగా మెనూ పాటిం చేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుతో పాటు ఉపాధ్యా యుల హాజరు 100శాతం ఉండాలని సూచిం చారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి కురుమ య్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఏసీ రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి మురళీధర్ రెడ్డి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పగుడాకుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట మండలం కోటకొండ లో స్వర్గీయ పగుడా కుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను.శ్రీ వినాయక చవితి సందర్భంగా ముదిరా జు వీధి బొడ్డురాయి దగ్గర ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. బుధవారం రాత్రి వేదపండితుల పూజా కార్యక్రమం తర్వాత స్థానిక బొడ్రాయి వీధి ప్రముఖులు రిబ్బన్ కట్ చేసి ట్యాంకును ప్రారంభించారు. పగుడాకుల బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు లు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు , శీలం లక్ష్మారెడ్డి, కాల నీవాసులు బొల్లు పెద్ద నర్సింహులు, కూర దస్తప్ప, చర్లపల్లి ఆంజనేయులు, గుండెగారి కాశీనాథ్, తీగలి రాజు, చెవుల కృష్ణ , దాసరి కృష్ణయ్య , బొక్కి సాయిలు, ఎడ్ల కురుమయ్య, బొల్లు నరసింహులు, గుండెగారి సాయిలు ట్యాంక్ ను ప్రారంభించి నీరు వదిలారు. ఈ కార్యక్రమానికి స్వర్గీయ తిరుపతమ్మ కుటుంబ సభ్యులు, నవ యువత యువజన సంఘం నాయకులు హాజరయ్యారు. కాలనీ వాసులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సంబ రాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నవ యువత యువ జన సంఘం నాయకులు పగుడాకుల రవికుమార్, ఎంగలి సిద్దు, ఎంగలి సురేందర్,



ఎంగలి నవీన్ కుమార్, చుక్క గోవిందు, చెవుల రవి, గాజుల భగవాన్ శంకర్, కోస్గి వెంకటేష్, వడ్ల కాలప్ప , ఏరువ కృష్ణయ్య, జంగం జగదీష్, గాజుల శ్రీధర్, ఈగలి దస్తప్ప, కోలుకుంది బాలప్ప, కె కుమార్, తిరుపతి యాదవ్, చుక్క ఆశప్ప, కంపిలి రాజు, అంజి , అయ్యమోల్ల అంజి, కూర అశోక్, గుండెగారి జగదీష్, నర్సింహులు, రాజు, గుండెగారి శ్రీనివాసులు, గుండెగారి లక్ష్మయ్య, బొల్లు దస్తప్ప, గుండెగారి అంజి, బొల్లు బాల్రాజు, పేట చంద్రప్ప యాదవ్ ,కూర హనుమేష్, గుండెగారి దస్తప్ప, మూగి నాగప్ప, గుండెగారి మార్కండీ, కోలుకుంది హనుమంతు, గుండెగారి సాయి, మూగి రాములు, గుండెగారి శ్రీను, మూగి శ్రీను, కూర అంజి, గుండెగారి చిన్న నరసింహులు, గుండెగారి నరేష్, మూగి రవి, అయ్యమోల్ల రాజు, బొల్లు రాజు, మూగి సాయిలు, గుండెగారి రవి, తీగలి కృష్ణ, పట్నం ఆకాష్, ఎడ్ల చెన్న, బంద్రవల్లి శ్రీకాంత్, పగుడాకుల రాములు, పగుడాకుల కుమార్, పగుడాకుల వెంకటేష్, పగుడాకుల రాఘవేంద్ర, కొంకతి విజయలక్ష్మి కాలనీవాసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# వర్షాలకు అతలాకుతలం



## జలదిగ్బంధంలో రహదారులు..!

## చిద్రమై పెను ప్రమాదకరంగా మారిన రోడ్లు

**న్యాల్ కల్, ఆగస్టు 28, (జనం సాక్షి) :**
దాదాపు రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని పలు ప్రధాన రహదారులు అత్యంత పెను ప్రమాదకరంగా మారాయి. జలదిగ్బంధంలో రహదారులు మునిగిపోవడంతో ప్రయాణికులు, వాహన చోదకుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రమాదాలను గుర్తించిన రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, తదితర శాఖలకు చెందిన అధికారులు ప్రమాదాలు జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**వరద ఉద్ధృతితో నిలిచిన రాకపోకలు**

మండలంలోని ఆర్అండ్బి, జెడ్పి, జీపీ రోడ్లు, చిన్న పాటి వంతెనలు, కల్వర్టుల పై భారీగా వరద నీరు చేరడంతో రెండు రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. న్యాల్ కల్ మండలంలోని రేజింతల్ %డ% ఎల్గోయి మామిడి వాగు, డప్పూర్ - వడ్డీ కట్ట మైసమ్మ వాగు, చాల్కి - చీకూర్తి సొటవాగు, మెటల్ కుంట - బసంతాపూర్ చాకలి వాగు, తదితర రోడ్లపై ప్రయాణికులు, వాహనాలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అతి భారీగా వచ్చి చేరుతున్న వరద ఉద్ధృతితో పలుచోట్ల రోడ్లకు భారీగా బీటలు వారి చిద్రమయ్యాయి. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో అత్యవసర సేవల కోసం స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి**

**- న్యాల్ కల్ తహసిల్దార్ ప్రభువులు**



మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలతో మండల ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ ప్రభులు స్పష్టం చేశారు. గురువారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. అత్యవసరమైతే తప్ప ఇండ్లను వదిలి బయటకు వెళ్లకూడదని సూచించారు.

**వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం**

**- రాజగోపాల్పేట ఎస్సై వివేక్**

**నంగునూరు, ఆగస్టు 28 (జనం సాక్షి) :** ఎగువన కురిసిన వర్షాలతో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నంగునూరు నుంచి గణపురం వెళ్లే రహదారిలో చెక్ డ్యాం మత్తడి దూకి ప్రవహిస్తుండడంతో రహదారిపై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో నంగునూరు ఘనపురం గ్రామాల మధ్యల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారి వెంట ఎవరు వెళ్లకుండా రాజగోపాల పేట ఎస్ఐ టి.వివేక్ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా భాగంగా రోడ్డుకు అడ్డంగా కట్టెలు, ట్రాక్టర్ పెట్టి రహదారిని మూసివేశారు. వాగు ప్రవాహం తగ్గేవరకు ఎవరు ఈ దారి వెంట వెళ్లవద్దని ఎస్సై వివేక్ సూచించారు.

**తెగిన పంట కాల్వలు కట్టలు..**

**కూలిన ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన బాగుచేయాలి**

**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 28 :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు రైతన్నను దారుణంగా ముంచేశాయి. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లింది. వరి, పత్తి, కూరగాయల పంటలు బాగా దెబ్బతిన్నాయి. లక్షల్లో పెట్టుబడులు పెట్టిన పంటలు నీట మునిగిపోయి పంటలు దెబ్బ తినడంతో



రైతులు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా చేర్యాల చుట్టు పక్కల గ్రామాలలో 30-40 శాతం విస్తీర్ణంలో పంట దెబ్బతిన్నట్లు సమాచారం. భారీ వర్షాల కారణంగా గుర్జ కుంట గ్రామంలోని దర్శనం నర్సమ్మ, పోతిరెడ్డిపల్లి గ్రామ ంలో మరికొండా చంద్రవ్వ ఇండ్లు కూలిపోయాయి. అధికారులు స్పందించి నష్టపోయిన రైతాంగానికి,ఇండ్లు కూలిపోయిన వారిని ఆదుకోవాలని కోరుతున్నారు.

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**- చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్**



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 28 :** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సర్కిల్ సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ వి. నవీన్ ప్రజలకు సూచించారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే వెంటనే 87126 67355 , 87126 67356 డయల్ చేసి సంప్రదించాలని తెలిపారు.

**నిండు కుండలను తలపిస్తున్న గ్రామ చెరువులు**



**కౌడిపల్లి ఆగస్టు 28,(జనంసాక్షి)**
రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కౌడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ చెరువు నిండు కుండలా మారి గురువారం జాతీయ రహదారి పైకి వర్షపు నీరు పారాడంతో కాసేపు రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే స్థానిక ఎస్ ఐ రంజిత్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ కలిముల్లా, పంచాయతీ సెక్రటరీ వెంకటేశం,అక్కడికి చేరుకొని జె సి బి సహాయంతో వరద ప్రహన్ని దారి మళ్లించారు. దీంతో మళ్లీ కాసేపటికి రాకపోకలు కొనసాగాయి.

**అన్నదాతలు అటు వైపు వెళ్లొద్దు : తహసీల్దార్ సతీష్ కుమార్**

**పాపన్నపేట,ఆగస్టు 28 (జనంసాక్షి):** పాపన్నపేట మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన వర్షానికి గ్రామాలలో చెరువులతో పాటు పంట పొలాల్లో భారీగా వరద నీరు నిలిచిందని తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. పలు చోట్ల వర్షానికి పంట పొలాల వద్ద నీటిలో విద్యుత్ తీగలు,స్తంభాలు నీటిలో తెగిపడితే విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని, రైతులు పొలాల్లో వరద నీరు పూర్తిగా తగ్గేవరకు వెళ్లవద్దని కోరారు .





**భారీ వర్షాలతో కోతకు గురైన బ్రిడ్జ్**

**- పరిశీలించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28 (జనం సాక్షి):**
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరుగుతున్న నేపథ్యంలో గురువారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్ నుండి శివాయపల్లి, మక్త భూపతిపూర్, తిమ్మానగర్ వెళ్లే బ్రిడ్జ్ వరద ఉధృతికి కోతకు గురై బ్రిడ్జి ను పరిశీలించారు. అనంతరం హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామం వరదకు ముప్పు ప్రాంతంగా గుర్తించిన అధికారులు గ్రామ ప్రజలను మెదక్ పట్టణంలోని జికేఆర్ గార్డెన్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారిని అక్కడికి తరలించారు. వారిని పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మమ్మల్ని మా గ్రామం నుండి ఈ జికేఆర్ గార్డెన్ కు తీసుకువచ్చారు కానీ కనీస వసతులు కల్పించలేదాని అని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... దంతేపల్లి కాట్రియల్ , కొచ్చేరువు తండా చెరువులు వరద ఉధృత్రికి తెగిపోయి ఆ వరద నీటి ప్రవాహం మెదక్ నుండి శివాయపల్లి వెళ్లే దారిలో బ్రిడ్జ్ కోతకు కురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయి అని అన్నారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.

**వాగులను పరిశీలించిన గ్రంథాలయ సంస్థ చైర్మెన్**

**రాయికోడు,ఆగస్టు 28,(జనం సాక్షి)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పడం కారణంగా గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రైకోడ్ మండలంలోని పలు గ్రామాలలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలువురు రైతులకు సంబంధించి వేల ఎకరాలలో పంటలు నీట మునిగిపోయాయి. కుసునూర్,ఇటుక పల్లి, యూసుపూర్ గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, తాసిల్దార్ ఆశాజ్యోతి, ఎస్సై చైతన్య కిరణ్, ఎంపీడీవో ఎంఏ షరీఫ్, పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం వెళ్లి పరిశీలించారు. యూసుఫ్ పూర్ లోని పిట్ట వాగు, హుల్గెర, నాగ్వార్, గ్రామాలలోని గురుమిళ్ళ వాగులను పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సిరూర్ బ్రిడ్జి వద్దకు వెళ్లి వర్షంకు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిపై మంత్రి దామోదర్ రాజనర్సింహకు నివేదించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిటిసి పండరి, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు జి విట్టల్ ఒగ్గ శ్రీనివాస్ నాయకులు



జ్ఞానేశ్వర్, బాసిత్ పటేల్,సిద్దన్న, రాజశేఖర్ గౌడ్, అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికారులంతా అలర్టుగా ఉండాలి

**ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి**

**ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి**

**రక్షణ సహాయక చర్యల నిమిత్తం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**9391942254**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28 (జనం సాక్షి):**
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.గురువారం మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హవెలి ఘన్పూర్ మండల ంలో వరద పరివాహక ప్రాంతాల్లో మంత్రితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజల ంతా ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు.

**సెల్ఫీల కోసం,చేపల వేటకు వెళ్లొద్దు : ఎమ్మార్వో సరిత**

**నంగునూరు, ఆగస్టు 28 (జనం సాక్షి )**
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగి పొర్లుతున్న మోయ తుమ్మెద వాగును నంగునూరు తహసీల్దార్ జి.సరిత సందర్శించారు. మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్ గ్రామాలకు వెళ్లే వంతెనల పైనుండి నీటి ప్రవాహం ఉండడంతో ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు. వంతెన వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు నిలిపి నంగునూరు - ఘనపురం, ఖాత(జాలపల్లి)- నంగునూరు రహదారుల గుండా వెళ్ళకుండా రాకపోకలు నిలిపివేశారు. అక్కెనపల్లి - బస్వాపూర్ వద్ద వంతెనపై నుండి వాగు ప్రవహిస్తోందని చెప్పారు. వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ప్రయాణికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని సూచించారు. సెల్ఫీల కోసం, చేపల వేటకు వెళ్లి ప్రమాదం తెచ్చుకోవద్దని తహశీల్దార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరిగినా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 08457230000 లేదా మండల తహసీల్దార్ 8978180312 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. గిర్దావర్ లింగం పాల్గొన్నారు.





## ఓటర్ల జాబితా విడుదల

**చిలప్ చేడ్,28ఆగస్టు జనంసాక్షి :** తెలంగాణా ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం మేరకు చిలప్ చేడ్ మండలంలోని మొత్తం ఓటర్లు 17,640 ఉన్నారు 156 వార్డులకు సంబంధించిన వార్డుల వారిగా అన్ని గ్రామాల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను మండల పరిషత్ కార్యాలయములో అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితను ప్రదర్శించడం జరిగినది ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో 30వ తేదీ లోపు గ్రామపంచాయతీ లేదా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని ఎంపీడీవో ప్రశాంత్ అన్నారు.

## ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

**గ్రామ అధ్యక్షులు బీస పురుషోత్తం,**
**యూత్ అధ్యక్షులు మంగల్ పర్తి సందీప్**

**కౌడిపల్లి ఆగస్టు 28, (జనంసాక్షి)**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని నూతనంగా ఎన్నికైన కౌడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీస పురుషోత్తం, యూత్ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్,ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాపైన నమ్మకముతో మాకు భాద్యతలను అప్పగించిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి,కి మండల పార్టీ నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తామని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. మాపై నమ్మకం ఉంచి మాకు సహకరించిన ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్, ఆయా తొలగింపు

**- సిడిపిఓ హేమా భార్గవి**

**శివ్వంపేట ఆగస్ట్ 28 జనంసాక్షి:** అంగన్ వాడీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పిల్లల అస్వస్థత కు కారణమైన అంగన్ వాడీ టీచర్ నవీన, ఆయా రాజమ్మను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించి నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. గురువారం ఆమె మండల పరిధిలోని రత్నాపూర్ లో గ్రామస్తులతో సిడిపిఓ హేమ భార్గవి శివ్వంపేట సెక్టార్ సూపర్వైజర్ సంతోష సమావేశం నిర్వహించారు. ఇటీవల రత్నాపూర్ అంగన్ వాడీ కేంద్రం తాగునీటిలో సుందెలుక పడీ ఆ నీళ్లు తాగిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థత గురికాగా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి, జిల్లా డిడబ్ల్యుఓ, అధికార యంత్రాంగం తక్షణం అప్రమత్తమై పిల్లలకు మూడు రోజులపాటు మెరుగైన వైద్యం అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా కృషి చేశారు. ఈ విషయమై అధికారుల ఆదేశాల మేరకు రత్నాపూర్ లో పిల్లల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించగా అంగన్ వాడీ టీచర నవీన, ఆయాల రాజమ్మపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీచర్, ఆయాను విధుల నుంచి తొలగిస్తున్నట్లు సిడిపిఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# గట్టు మండలంలో అధునాతన భవన నిర్మాణం

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 28 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల అభివృద్ధికి నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయల నిధుల నుండి రూ.70 లక్షలతో అధునాతన భవన నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం గట్టు మండల కేంద్రంలో నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గట్టు మండల అభివృద్ధికి విశేష కృషి చేసిన జిల్లా స్థాయి,మండల స్థాయి అధికారులకు స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు మెమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామ కార్యదర్శులు పాత్ర ఎంతో కీలకమని, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి మండలాన్ని దేశంలో ఆదర్శంగా నిలపాలన్నారు. గట్టు మండల అభివృద్ధికి అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహిం చుకునే విధంగా నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయలలో 70 లక్షలతో అధునాతన సాంకేతికత గల భవనాన్ని నిర్మించడం జరుగుతు ందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ లో గట్టు మండల అభివృద్ధికి గాను దేశంలో 5వ స్థానం సాధించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని ఈ విజయం గట్టు కుటుంబం సాధించిన ఘనత అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ ఆస్పిరేషన్ బ్లాక్



గట్టు మండలంలో ఉత్తమ సేవలందించిన జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులకు ఎన్జీవోలకు ఘనంగా సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎంపీడీవో చెన్నయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, హెడ్మాస్టర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా పూలే గురుకులం

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 28(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో గురువారము విద్యార్థులను ఎలుకలు కొరికిన విషయాన్ని పరిశీలించడానికి వెళితే అక్కడున్న ప్రిన్సిపల్ మీకు పర్మిషన్ లేదని లోపలికి రానివ్వక పోవడంను బిఆర్ఎస్పి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మేము లోపలికి వెళ్తే రేవంత్ రెడ్డి లోపాలు బయటకు వస్తాయని మమ్మలను అడ్డుకోవడం చేతకాని పాలనకు నిదర్శనం అని అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల హాస్టల్ లో ఎలుకలు కొరికిన, వైరల్ ఫీవర్ వచ్చిన విద్యార్థులను పరామర్శించి పలు సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. లేని ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మద్దిలేటి,పైపాడు రాజు,చిన్న,వి.రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎస్సికి రిజర్వేషన్ కేటాయించాలి

**– ఎస్సిసెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్**



**వెల్దండ ఆగస్టు 28 (జనంసాక్షి) :**
గ్రామ పంచాయితీకి జరబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ(జనరల్)కి రిజర్వేషన్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెల్దండ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ ప్రభుత్వాన్ని గురువారం ఓ ప్రకటనలో కోరారు. జనాభా ప్రాతిపాదికను దృష్టిలో పెట్టుకొని గతంలో జరిగిన అవకతవకలు మరల జరగకుండా అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరలో జరిగేబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వెల్దండ మేజర్ గ్రామపంచాయతికి సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ (జనరల్ )కి రిజర్వేషన్ కేటాయించాలని కోరారు.

# తెల్కపల్లి మండలంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**తెలకపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,ఆగస్టు28(జనంసాక్షి):**



తెలకపల్లి మండలంలో పలువురు బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ శ్రీ దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.వీరికి ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో తెలకపల్లి మండల పిఏసిఎస్ ఛైర్మన్ తాళ్లపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ రాములు, మాజీ డిప్యూటీ సర్పంచ్ బసవయ్య, రాజేందర్ రెడ్డి, గోపాల్, శంకర్, మల్లయ్య, రమేష్ ఉన్నారు.నడిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, వెంకయ్య, చోటే మియా, కావలి ఈదన్న, నిరంజన్,గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ అచ్యుతా రెడ్డి,లక్నారం గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీను గౌడ్ వీరితో పాటు వారి అనుచరగణం, ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన హౌసింగ్ ఏఈ



**నాగలిగిద్ద ఆగస్టు 28 (జనం సాక్షి)**
నాగల్ గిద్ద మండలంలోని ఇరక్ పల్లి గ్రామంలో గురువారం హౌసింగ్ ఏఈ చలపతిరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ బిల్లు కానీ ఇల్లు 600 స్క్వేర్ ఫీట్ లోపే ఉండాలని సూచించారు. 600 స్క్వేర్ ఫీట్ కన్నా ఎక్కువ ఉన్న వాళ్లకు కొలిచి తగ్గించి మార్క్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర రావు, ఇరాక్పల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్, పెద్దలు మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇంటికి నష్టపరిహారంపై సిఫార్సు చేస్తా

**- కాలకల్ గ్రామ సెక్రెటరీ ప్రియాంక**

**తూప్రాన్ ఆగస్టు 28(జనం సాక్షి):**
ఈటివల కురిసిన భారీ వర్షానికి కాళ్లకల్ పట్టణంలో రెండు పెంకుటిల్లు బయట గోడలు కూలి గల్లీ రోడ్డు పై పడిన ప్రదేశాన్ని కలకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ గ్రామ పంచాయతీ సెక్రటరీ. ప్రియాంకతో కలిసి చేరించారు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం కై సిఫారసు చేయనున్నట్లు సెక్రెటరీ తెలిపారు. కూలి గోడతో పాటు మిగితా శిథిల అవస్థ లో ఉన్న ఇళ్లను గుర్తించి వెంటనే వాటిని తొలగించలని పంచాయతి సిబ్బందికి ఆమె సూచించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, చుక్క నర్సింహ బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ప్రజల ఆరోగ్య విషయంలో అలక్ష్యం వహించవద్దు - వెబెక్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**




**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి):** జిల్లాలో ప్రతి శుక్రవారం నిర్వహించిన డ్రై డే రోజున ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు ప్రతి ఇంట్లో దోమ లార్వా వృద్ధి చెందకుండా పరిసరాల్లో చెత్త, నీరు నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలు, మెడికల్ ఆఫీసర్‌లు, మున్సిపల్ కమిషనర్‌లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి కీటక జనిత వ్యాధులు డెంగ్యూ, మలేరియా ,చికెన్ గున్యా వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం డ్రై డే రోజున ఉదయం 10 గంటలకు ప్రతి ఇంట్లో ఆవరణలో చెత్త,నీరు నిల్వ లేకుండా కూలర్ లో,కొబ్బరి చిప్పలు,కుండీలు శుభ్రం చేసుకో వాలని సూచించారు. దోమ లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. శుక్రవారం డ్రై డే ప్రతి మున్సిపల్,గ్రామంలో అన్ని వార్డుల్లో విస్తృత స్థాయిలో చేపట్టి పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. పారిశుధ్యంపై అవగాహన కలిగించాలని అన్నారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా.శశికాంత్ పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తాం



## ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తాం

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్**



**భూత్పూర్ ఆగస్టు 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రం, శ్రీనివాస ట్రేడర్స్ ఫర్టి లైజర్ షాపును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ 27 మెట్రిక్ టన్నుల చొప్పున వచ్చినట్లు రైతు ఆగ్రో సేవా కేంద్రం 1, శ్రీనివాస ట్రేడర్స్ డీలర్ కలెక్టర్‌కు వివరించారు. రైతు వారి రిజిస్టర్ పరిశీలించి రైతు వారీ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్ ఈ పాస్ యంత్రం ద్వారా సరఫరా ఓటిపి జనరేట్ చేస్తున్న విధానం పరిశీలిం చారు. కొన్ని సాంకేతిక సమస్యలు,సర్వర్ స్లోగా ఉండడం సమస్యలు వివరించారు. సమస్య వస్తే రైతుల వివరాలు రైతు రిజిస్టర్‌లో నమోదు చేసుకొని సరఫరా చేయాలని సూచించారు. అక్కడ క్యూలో నిల్చున్న రైతులతో మాట్లాడారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,రెండు బస్తాలు తీసుకు వెళ్లాలని స్టాక్ వచ్చిన విధంగా సరఫరా చేస్తామని వివరించారు. రైతులకు టోకెన్‌లు జారీ చేసి క్రమ పద్ధతిలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికాగులను ఆదేశించారు.వారికి తాగునీరు అందిం చాలని, పోలీస్ అధికారుల సమన్వయంతో సరఫరా చేయాలని సూచిం చారు. వ్యవసాయ విస్తరణ అధికారి యూరియా సరఫరా నిశితంగా పరిశీలించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు ఎం.పి.డి.ఓ ప్రభాకర్, తహశీల్దార్ కిషన్, మండల వ్యవసాయ అధికారి మురళి, తదితరులు ఉన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు

**- ఆందోళన వద్దంటున్న అధికారులు**




**ఊర్కోండ ఆగస్టు 28 (జనం సాక్షి) :** రైతులకు కావాల్సిన యూరియా దొరకకపోవడంతో రైతులు ఉర్కొండ రైతు ఆగ్రో కేంద్రం వద్ద గురువారం యూరియా కోసం తెల్లవారుజాము నుంచే లైన్లు నిలబడ్డమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపోను యూరియా అందుతలేదని రైతులు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులు రాష్ట్రమంతా యూరియా కోసం ఇదే విధంగా కష్టాలు పడుతున్నారని రైతులకు కావాల్సిన యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా రైతులకు సరిపడ యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని సర్వర్ సమస్య వల్ల ఇబ్బంది ఉందని సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తున్నామని వ్యవసాయ అధికారి దీప్తి తెలియజేశారు.

## రైతులకు యూరియా కొరత తీర్చాలి

**- తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**

**వెల్దండ ఆగస్టు 28 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని యూరియా కొరతను తీర్చాలని తాసిల్దార్ కారే కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్త శుద్ధి ఉంటే వెంటనే యూరియా సరఫరా అందించి, బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలు చేయకుండా నివారించాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదగిరి సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి పెద్దాపూర్ బూత్ అధ్యక్షుడు రామ్ రెడ్డి కోట్ర బూతు అధ్యక్షుడు బూత్కూరి పరమేష్ రాష్ట్ర ఆచరన్నా మిత్ర మండలి అధ్యక్షుడు మట్ట పరమేష్ గౌడ్ మండల నాయకులు మట్ట విష్ణు గౌడ్ జంగయ్య యాదవ్ జూలూరి బాలస్వామి,పబ్బు చక్రవర్తి, దుగ్గా యాదయ్య కొమ్మగోని సుబ్బయ్య గౌడ్, రైతులు పాల్గొన్నారు.





# జిల్లా బిసి సంక్షేమ అధికారి బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ అక్బర్ పాషా

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 28 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా నూతన జిల్లా బిసి సంక్షేమ అధికారిగా సయ్యద్ అక్బర్ పాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు సూర్యాపేట జిల్లాలో బి.సి సంక్షేమ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహించిన ఆయనకు పదోన్నతి లభించడంతో గద్వాల జిల్లాకు బదిలీ అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ

తేదీన నిర్వహించడం జరుగు తుందని మత పెద్దల అంగీకారంతో తెలిపా రు. పండుగలు శాంతియుతంగా సోదరా భావంతో జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హిందూ ముస్లిం మత పెద్దలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మత పెద్ద లకు తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జర గకుండా పటిష్ట చర్యలు తీసు కోవడం తోపాటు పూర్తి స్థాయి లో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్ లాల్, హిందూ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు బారులు




**రాజాపూర్, ఆగస్టు 28(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆగ్రో రైతుసేవా కేంద్రం ముందు యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఇది చూసినా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండల రైతుసంగం అధ్యక్షుడు హన్మగళ్ల నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎరువుల కొరత లేకుండా కొనసాగిందని, యూరియా కోసం ఏ రోజు లైనులో రైతులు నిలబడలేదనీ, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా రైతులకు యూరియా అందివ్వలేకపోవడం చూస్తుంటే మళ్లీ మన తెలంగాణ యాభై సంవత్సరాలు వెనుకకు వెళ్ళిందని అన్నారు. రైతు ఒక పూట యూరియా కోసం వేచి ఉంటే ఎంత నష్టపోతాడో ప్రభుత్వం ఆలోచించాలని, సమయానికి పంటకు యూరియా వేయకపోతే ఎంత పంట నష్టం వస్తుందో ప్రభుత్వం ఆలోచించాలని రైతు సంఘం అధ్యక్షుడు హన్మగళ్ల నర్సింహులు అన్నారు.



# రాయితీ వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారి దీప్తి**

**ఉర్కొండ ఆగస్టు 28, (జనం సాక్షి)**
సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పొందడానికి కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యంత్రీకరణపై ఉప మిషన్ స్కీం ద్వారా మండలంలోని గ్రామాల ఎస్సి, ఎస్టి మహిళా చిన్న, సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడిపై, పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని కాబట్టి రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీప్తి తెలియజేశారు. వ్యవసాయం చేస్తూ ఇప్పటి వరకు యాంత్రియాకరణలో లబ్ధి పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఊర్కొండ మండలనికి 1)బ్యాటరీ/చేతి పంపులు 50, 2)పవర్ ఆపరేటెడ్ సయేర్స్- 73)రోటవేటర్స్ 3 4)కల్టివేటర్/కేజ్ వీల్స్/ డిస్క్ హ్యారో/ఎంబి ప్లై - 3 5) పవర్ వీడర్-1,6)బ్రష్ కట్టర్-1 , 7) మేజ్ షెల్లర్ - 1 మొత్తం 66 పరికరాలు కేటాయించారని రోటవేటర్స్/కల్టివేటర్స్/ఎంబి ప్లగ్/ కేజ్ వీల్స్ కావాల్సిన రైతులు ట్రాక్టర్ ఆర్సి రైతు పేరున తప్పనిసరిగా ఉండాలని అప్లికేషన్ ఫారం, రెండు పాస్పోర్ట్ ఫోటోలు ,పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం, ట్రాక్టర్ ఆర్సి ధృవపత్రాలతో మీ సంబంధిత రైతువేదిక లోని ఎ ఈ వో, మండల వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని,లబ్దిదారుల ఎంపిక తరువాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెని పేరున డిడి తీయాల్సి ఉంటుందని, వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్‌ల పంపిణీ

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 28 (జనం సాక్షి)**
వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్‌ల పంపిణీ చేశారు. గురువారం వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ 150 మంది కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వర్షంలో పనిచేస్తున్నారని వర్షంలో తడవకుండా రెయిన్ కోట్ పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాడంరాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బుచ్చిలింగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కోన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలం పరిశీలించిన అధికారులు

**మక్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నందిని నగర్, ఎల్బీ కాలనీ, ఆనంపల్లి వీధి, శ్రీరాం నగర్, ఆజాద్ నగర్ కాలనీవాసులు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి గతంలో వినతిపత్రం అందజేశారు. గతంలో పట్టణ శివారులోని తిరుమలయ్య చెరువులో ఖననం చేసే వారమని, అయితే చెరువు పూర్తిగా నిండి ఉండటం, స్థలాభావ సమస్యల కారణంగా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోచోట స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి స్థానిక తహసిల్దార్ కి స్మశానానికి స్థలం కేటాయించాలని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా బుధవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరిగేషన్ ల్యాండ్ ను స్థానిక మున్సిపల్ కమిషనర్ తో కలిసి స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వల్లంపల్లి లక్ష్మణ్, కోల్పూర్ కొండయ్య , ఆనంపల్లి నారాయణ ,ఎ.రవి కుమార్, సూర్య టైలర్ అంజి, వల్లంపల్లి మధు, రమేష్, నీలి రాము, గిరి ,కొత్తింటి నరేందర్, ఆనంపల్లి రమేష్ , రాజు, లక్ష్మన్న, రాములు, శేఖర్, గోపి, టైలర్ రాములు, అనిల్, కొలిమి హనుమంతు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మిడ్జిల్ ఆగస్టు 28(జనం సాక్షి)**
జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గురువారం మండలంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో యూరియా నిలువలను పరిశీలించి రైతులకు సరిపడా ఎరువులను అందించి ఎరువుల కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించకపోతే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల స్థాయిలో నిర్వహించిన విద్య బోధన నైపుణ్యాభివృద్ధి ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లో అకస్మిక చేసిన జిల్లా కలెక్టర్




**రేవల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు విడతల వారిగా యూరియా ను ఎకరా కి 25- 30 కేజీలు మాత్రమే వరిలో వాడుకోవాలని సూచించారు. ధరల పట్టిక, అందుబాటులో ఉన్న యూరియా నిల్వను ప్రదర్శించాలి. మండలంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది. రైతులకు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకి మాత్రమే ఎరువులను అమ్మాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ , గోపాల్ పేట తహసిల్దార్ పాండు, ఎంపిడిఓ భవాని, గోపాల్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సి ఈ ఓ రాంమోహన్, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.



## వార్డుల ఓటర్ల జాబితాను విడుదల

**మల్దకల్ ఆగస్టు 28(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం డ్రాఫ్ట్ ఫోటో ఎలెక్టోరల్ రోల్స్ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు ప్రచురించిన ఓటర్ల జాబితాను విడుదల చేశారు. మండలంలోని 25 గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటరుల జాబితా వార్డవారీగా గ్రామపంచాయతీ కార్యదర్శులు విడుదల చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే 31 లోపు తెలపాలన్నారు. ఈనెల 30వ తేదీన మండల స్థాయిలోని రాజకీయ పార్టీల నాయకులకు సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయరెడ్డి,ఎంపీఓ టీ.రాజశేఖర్,పర్యవేక్షకులు పెద్దనర్సన్న,సీనియర్ సహాయకులుసూర్య ప్రకాశ్ రెడ్డి,టైపిస్టు రెహమాన్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి,కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయాల్లో ఓటర్ జాబితా ప్రదర్శన

**ఉర్కొండ ఆగస్టు 28, (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గురువారం రోజు మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ఓటరు జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రదర్శించారని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ఓటరు జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రదర్శించారు.

**నూతన ఓటర్ జాబితా విడుదల చేసిన పంచాయతీ సెక్రెటరీ శివశంకర్**

**మానవపాడు, ఆగస్టు 28 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవ-పాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో.. నోటీసు బోర్డుపైన 1నుండి 14 వార్డ్ ల వరకు ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచడం జరిగిందని పంచాయతీ సెక్రటరీ శివశంకర్ గురువారం తెలిపారు. గ్రామ ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమను సంప్రదించాలని ఆయన తెలిపారు.



# ఘనంగా ఎన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వెల్దండ ఆగస్టు 28 ( జనంసాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రంలోని భూపతి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో భూపతి రెడ్డి యువసేన అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భూపతి రెడ్డి యువసేన నాయకులు అభిమానులు భూపతి రెడ్డి యువసేన అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా శాలువలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఎర్ర శ్రీను ఉప్పు ఆంజనేయులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ వెంకటయ్య మల్లయ్య రామ్ కోటి ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్ చందు మాస్టర్ అన్నదానం సంతోష్ చారి కృష్ణారెడ్డి ఎల్ఐసి తిరుపతి కొండల్ రెడ్డి శ్రీశైలం డ్రైవర్ శ్రీనివాసులు కొండల్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.